




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 16 । మార్చి । 2023 । పేజీలు : 9


# పండుగ వాతావరణంలో నామ పుట్టిన రోజు వేడుకలు

**– జన హృదయ నేత నామ : వక్తలు**

**– భారీగా రక్తదానం శిబిరం – అన్నదానానికి పెద్ద ఎత్తున హాజరు**

**– నామ సేవా సమితి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం**

**– హెల్మెట్ల పంపిణీ**

**ఖమ్మం, మార్చి 15 (మనం బ్యూరో) :** జనహృదయ నేత నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు కొనియాడారు. నిత్యం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నామ ప్రజలతో మమేకమై పని చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా అత్యంత శోభాయమానంగా పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్లో భారీగా తరలి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు మధ్య కేక్ ను కట్ చేసి నామా నాగేశ్వరరావు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎంపీ గా ఢిల్లీలో పార్లమెంట్ లో ఉన్న




ఆయన మనసంతా ఖమ్మం ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటుందని అన్నారు. తన తండ్రి గారైన నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ట్యాంకర్లను గ్రామాలకు పంపించి, ప్రజలకు మంచినీటిని సరఫరా చేసిన ఘనత నామాది అన్నారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రజా నాయకుడు లభించడం ఖమ్మం జిల్లా ప్రజల అదృష్టమని, రానున్న కాలంలో నామకు అండగా ఉండి మళ్లీ గెలిపించుకొని, మరింత 9లో...

# ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

**పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్**

**ఖమ్మం, మార్చి 15 (మనం బ్యూరో) :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమైనట్లు, మొదటి పరీక్ష జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. జిల్లాలో బుధవారం 16,023 మంది జనరల్ విద్యార్థులకు గాను 15,473 (96.57%) మంది విద్యార్థులు హాజరు, 550 (3.43%) మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 2,563 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 2,253(87.90%) మంది విద్యార్థులు హాజరు, 310 (12.10%)మంది విద్యార్థులు, మొత్తంగా 18,586 మంది విద్యార్థులకు 17,726 మంది విద్యార్థులకు గాను 17,726 (95.37%) మంది హాజరు, 860



(4.63%) మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదుకానట్లు ఆయన అన్నారు. అంతకుముందు ఉదయం అదనపు కలెక్టర్ టేకులపల్లి లోని న్యూ విజన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పరీక్షా నిర్వహణ సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పరీక్షా గదుల్లో తిరుగుతూ, పరీక్షా నిర్వహణ తీరుని నిశితంగా గమనించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అదానీ అంశంపై దద్దరిల్లిన పార్లమెంట్

- బీఆర్ఎస్,విపక్షాల ఆందోళనతో వాయిదాల పర్వం
- 18 ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో పార్లమెంట్ బయట ధర్నా
- పార్లమెంట్ నుంచి ఈడీ ఆఫీసు ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు
- ఖర్గే, నామ నేతృత్వంలో ఈడీ మిత్రాకు లేఖ అందజేత

9 లో

# వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

## జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (మనం ప్రతినిధి) :** వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య తెలిపారు . బుధవారం జడ్పీ కార్యాలయంలో జడ్పి ఛైర్మన్ అధ్యక్షతన జడ్పి సరసభ్య సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ , మిషన్ బగీరథ , విద్యాశాఖ , పోడు భూములు పట్టాలు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా అదికారులు ఆయా శాఖల అంశాలపై నివేదికను వినిపించారు . వైద్య ఆరోగ్యశాఖాధికారి జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాలు నిర్వహణ తీరును వివరించారు . జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఎర్రగుంట , పర్ణశాల , పెనగడప , యంపి బంజర , కొమరారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . మహిళా ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం తదుపరి




రెండు మంగళవారాల్లో 443 మంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు . ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహణ నుండి జిల్లా ఆసుపత్రికి సిఫారసు వరకు అన్ని వివరాలను పోర్టల్లో అప్లోడ్ చేస్తున్నామని చెప్పారు . క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను గుర్తిస్తే హైదరాబాదులోని యంజి , నిమ్స్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు నిర్వహణకు సిఫారసు చేస్తున్నట్లు చెప్పారు . ఆరోగ్య మహిళా కేంద్రాలకు మంచి స్పందన వస్తున్నదని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా కేంద్రాల్లో మహిళలు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చెప్పారు . ఈ సందర్భంగా జడ్పిటిసిలు వెంకటరెడ్డి , మేరెడ్డి వసంత , లక్ష్మీదేవిపల్లి , చర్ల యంపిపిలు మాట్లాడుతూ మందులు , సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . కంటి వెలుగు కార్యక్రమలో జిల్లాలో ఇప్పటి వరకు 2.15 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని , 59 వేల మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశామని , 25 వేల మందికి ప్రిస్కిప్షన్ కంటి అద్దాలు అసరం కాగా వివరాలను పోర్టల్లో అప్లోడ్ చేయగా ఇప్పటి వరకు 10 వేల మంది కంటి అద్దాలు పంపిణీ చేశామని , మిగిలిన 15 వేల మందికి త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు . మిషన్ బగీరథ పథకం వివరాలను ఈఈలు నళిని , తిరుమలేష్ వివరించగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని , చాలా గ్రామాల్లో నీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని , పైపులైన్లు పగిలిపోయి నీరు వృధా అవుతున్నదని జడ్పీటిసిలు , యంపిపిలు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు . ఆయా శాఖల ద్వారా జరుగుతున్న పనుల వల్ల కొన్ని చోట్ల పైపులు పగిలిపోతున్నాయని , పనులు చేపట్టు సందర్భంలో తమ దృష్టికి తీసుకొస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఈఈలు తెలిపారు . విద్యాశాఖ కార్యకలాపాలను డిఈఓ సోమశేఖరశర్మ వివరించగా జూలూరుపాడు మండలంలో విద్యార్థినితో ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని , అతని మీద ఏం చర్యలు తీసుకున్నారని జడ్పిటిసిలు , యంపిపిలు కోరగా అతని మీద పోక్సో చట్ట ప్రకారం పోలీస్ కేసు నమోదు చేశామని , అతనిని విధులు నుండి తొలగిస్తున్నటుల డిఈఓ చెప్పారు . మన ఊరు – మనబడి కార్యక్రమంలో పాఠశాలల మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని జడ్పి ఛైర్మన్ కోరం కనకయ్య తెలిపారు . ఏప్రిల్ మాసం వరకు జిల్లాలో ఎంపిక చేసిన 368 పాఠశాలల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని , తదుపరి రెండవ దశలో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన వివరించారు . పోడు పట్టాలు కార్యక్రమం గురించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్లెయిమ్స్ స్వీకరించి గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితా సిద్ధం చేస్తున్నామని, త్వరలో 9లో...

# మోడీ చేసిన ఏ వాగ్దానము అమలు కాలేదు...

## – సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు



**ఖమ్మం గాంధీచౌక్, మార్చి 15 (మనం న్యూస్)** : మోడీ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేముందు నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పాడు, ప్రజల జన్ధన్ ఖాతాలలో ఒక్కొక్కరి కుటుంబం అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పాడు, దేశంలో ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు కట్టిస్తానని చెప్పాడు అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా దళితుల పైన క్రిస్టియన్ల పైన ముస్లింల పైన దాడులకు వ్యతిరేకంగా జన చైతన్య యాత్ర జరిగింది ఈ చైతన్య యాత్ర సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్ అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ దేశ ఆర్థిక పరిస్థితి చాలా ఘోరంగా తయారైంది అనిలంబానికి ఆదానీలకు వేలకోట్ల రూపాయలు రుణాలను మాఫీ చేస్తున్నాడు ఇంత మటుకు ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు అమలు చేయలేదు రైతులుకు గాని వ్యవసాయ కూలీలకు గాని ఎలాంటి ఉపయోగకరమైన సంక్షేమం పథకాలు అమలు చేయలేదు పార్లమెంటు బడ్జెట్లో కూడా రైతులకు కేవలం లక్ష రూపాయల కేటాయించడం రైతులపై ఎంత వివక్ష ఉందో చూడటానికి ఇదొక మచ్చుతునక మాత్రమే ఇంకా అనేక సంక్షేమ పథకాలలో కోతల విధించడం జరిగింది ఉపాధి హామీ పథకాన్ని కూడా నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నాడు అలాగే కార్మిక హక్కులని కాలరాసే విధంగా చట్టాలు చేస్తున్నారు యూనియన్ లో పెట్టుకోవద్దు అంటూ సంఘాలు పెట్టుకోవద్దు అంటూ అన్ని ఆంక్షలు పెడతా ఉన్నాడు ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్న వారి మీద కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడుతున్నారు ప్రశ్నించే వారి గొంతుకని నొక్కి వేస్తున్నారు మీడియా మీద కూడా ఆంక్షలు విధిస్తున్నారు వీటన్నిటికీ వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవడానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తారీఖున హనుమకొండలో జనచైతన్య యాత్ర ప్రారంభమవుతుంది ఆయాత్ర ఖమ్మంకి ఈనెల 23 వ తారీకు చేరుకుంటుంది ఖమ్మం త్రీ టౌన్ లో గాంధీచౌకిలో 3000 మందితో బహిరంగ సభ జరగబోతుంది ఈ బహిరంగ సభకు కార్మిక వర్గాలు ప్రజలు సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, పెద్దోజు ఉపేంద్ర చారి, ఎర్ర నగేష్, సుగ్గల హనుమంతరావు, షేక్ కుల్సనా బేగం, రంగు పుష్పావతి, ఊడుగల శ్రీను, ఊడుగల రవీందర్, పురం శెట్టి కుమారి, వనమాల కృష్ణ, పెద్ద మల్ల ప్రశాంతి, ఊడుగుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 'సిపిఎం జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్లు విడుదల




**భద్రాచలం, మార్చి 15 (మనం న్యూస్)** : కేంద్రంలోని బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం, ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 27 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని ప్రజలు ప్రజాస్వామికవాదులు లౌకికవాదులు మేధావులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిపిఎం మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జన చైతన్య యాత్ర ప్రచార వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నాయని కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి విధానాలను ఎండగడుతూ సిపిఎం చేపట్టిన జన చైతన్య యాత్ర ఈనెల 19వ తేదీ నాడు భద్రాచలం నియోజకవర్గం లోకి ప్రవేశిస్తుందని నియోజకవర్గంలోని వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, బహిరంగ సభలు జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ, వాల్ పోస్టర్లు అంటించడం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన అన్నారు. మండల కేంద్రాల్లో జరిగే సభలకు ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు పాల్గొన్నారు.

# సింగరేణిలో భద్రత వారోత్సవాలు



**సింగరేణి కొత్తగూడెం, మార్చి 15 (మనం న్యూస్)** : కార్పొరేట్ ఏరియాలో వార్షిక భద్రతా వారోత్సవాలు – 2023 ను పురస్కరించుకొని కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో భద్రతా అవగాహన జరిగింది. సింగరేణి సంస్థ సివిల్ విభాగంలో బుధవారం వార్షిక భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రతా పరికరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం సివిల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ఒక్కోసారి సమస్యగా మారుతుందన్నారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కీలకమని జిఎం సేఫ్టీ కేజిఎం రీజియన్ కుమారస్వామి అన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని, వాటిని అమలు చేసేలా, అవగాహన పెంచేలా భద్రతా అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు చూడాల్సిన అవసరాన్ని మరింత పెంచిందని అన్నారు. సింగరేణిలో పనిచేసేవారికి పటిష్ట భద్రత అవసరమని చెప్పారు. మెరుగైన ప్రమాణాలతో పరిశ్రమలు ప్రగతి సాధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం సివిల్ రాజశేఖర్, డిజిఎం సేఫ్టీ గోపాలరాజు, ఎస్ఈ సివిల్ రవికుమార్, జేటిఓ కరుణాకర్ రెడ్డి, సివిల్ సూపర్వైసర్లు, సివిల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, మార్చి 15 (మనం న్యూస్)** : ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు, నామా నాగేశ్వరరావు, జన్మదిన వేడుకలు ను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి క్యాంపు కార్యాలయం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పురస్కరించుకొని జన్మదిన కేక్ కట్ చేసి నామా నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచి మనిషి పేదల పక్షపాతి నామా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మల్లూరు అంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్,చాంద్ బాషా, తడికమల్ల ప్రకాశరావు,మట్టా ప్రసాద్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.....

# ఉపాధి హామీ సిబ్బంది,కార్యదర్శులు సమీక్ష సమావేశం



**పాల్వంచ టౌన్, మార్చి 15 (మనం న్యూస్)**: బుధవారం పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ఎక్కువ సంఖ్యలో కూలీలకు పనులు కల్పించాలని,257 రూపాయలు వచ్చే విధంగా పనులు చేయించాలని సూచించారు.అనంతరం క్షేత్ర సహాయకులకు సిమ్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవో పోరండ్ల రంగా,ఈసీ పుల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు,సాంకేతిక సహాయకులు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు

# జియో 5జీ సేవలను ప్రారంభించిన వనమా



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 15 (మనం న్యూస్)** : లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రం జియో ఆఫీసులో బుధవారం నాడు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జియో 5జీ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ ప్రజలకు జియో సంస్థ ఆటంకాలు లేకుండా 5జి సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కోఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, సర్పంచ్ రతన్ నాయక్, కొట్టి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు కృష్ణార్జున్ రావు, ఫోటోగ్రాఫర్ రాజేష్, జియో కొత్తగూడెం మేనేజర్ శ్రీపతి శ్రీనివాస్, జియో జిల్లా కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్, సంస్థ ప్రతినిధులు సత్య కిషోర్, శివ, బిఆర్ఎస్ నాయకులు ఐక్య సత్యనారాయణ, రామన్, జియో ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐని కలిసిన సిపిఎం నాయకులు...



**ఖమ్మం రూరల్, మార్చి 15 (మనం న్యూస్)** : ఖమ్మం రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డిని సిపిఎం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐకు పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించారు. సీఐని కలిసిన వారిలో సిపిఎం ఖమ్మం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఊరడి సుదర్శన్ రెడ్డి, తోట పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, ఆరెకోడు మాజీ సర్పంచ్ సిలివేరు బాబు,మార్కం లింగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# సిపిఎం జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మధిర, మార్చి 15 (మనం న్యూస్)**:బిజెపి ఈనెల 17 నుంచి 29 వరకు జరగబోతున్న సిపిఎం జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని బుధవారం సిపిఎం మధిర టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శీలం నరసింహారావు, మండల పట్టణ కార్యదర్శులు మండల కుమారి, మంద సైదులు, పడకంటి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ ,వెల్సన్, హమాలి వర్కర్లు పాల్గొన్నారు.

# ఆశయం కోసం.. ఆర్థిక ఇబ్బందులతో ఎదురీత

## సాయం కోసం క్రికెట్ క్రీడాకారిణి చాట్ల మమత ఎదురుచూపు
## – తెలంగాణకు 3 సార్లు కెప్టెన్సీ, 2సార్లు ఛాంపియన్ షిప్




**కల్లూరు, మార్చి 15 (మనం న్యూస్)** :లక్ష్యం వైపు గురిపెట్టి... అస్త్రాన్ని సంధించు.. విజయం మీ సొంతమవుతుందనే ప్రముఖుల మాటలను ఆదర్శంగా తీసుకొని, తన లక్ష్యం దిశగా పరుగులు పెడుతున్న యువతి. చిన్నతనం నుంచే తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం సాధన చేస్తూనే ఉంది. క్రికెట్ పై తనకున్న మక్కువతో ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆల్ ఇండియా టి20 క్రికెట్ అసోసియేషన్ తరపున అంతర్జాతీయ స్థాయిలో నేపాల్ లో జరుగుతున్న 20-20 రెండు మ్యాచ్ లు, వన్డే మ్యాచ్ ఒకటి ఆడే ఇండియా జట్టు లో స్థానం దక్కించుకుంది. ఓ సామాన్య కుటుంబానికి చెందిన చాట్ల మమత అంతర్జాతీయ స్థాయిలో చోటు దక్కించుకోవడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కొర్లగూడెం గ్రామానికి చెందిన చాట్ల అప్పారావు ముగ్గురు కుమార్తెల్లో చివరి సంతానం చాట్ల మమత. తెలంగాణ ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడే అండర్ 16 లో క్రికెట్ తన కెరీర్ ప్రారంభించింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఖమ్మంలో జరిగిన జాతీయ మ్యాచ్ లకు తెలంగాణ జట్టుకు మూడుసార్లు కెప్టెన్సీ చేసి, తన సారథ్యంలో రెండుసార్లు ఛాంపియన్ షిప్ దక్కించుకుంది. ఆల్ ఇండియా టీ20 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 సార్లు మధ్యప్రదేశ్ లో, గుజరాత్ ,ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, వైజాగ్, ఖమ్మం, హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లు ఆడటం జరిగింది. ఖమ్మంలో జరిగిన మ్యాచ్ లో మూడు ఓవర్లకు మూడు వికెట్లు, మూడు పరుగులు, ఒక మేడిన్ ఓవర్ వేసి బెస్ట్ బౌలర్ గా నిలిచింది. ఆల్ ఇండియా టి20 క్రికెట్ అసోసియేషన్ పుణ్యమాంట ఎంచుకున్న రంగంలో ముందుకెళుతున్నప్పటికీ వెనకనుంచి ఆర్థిక స్థితిగతులు అడ్డుపడుతూనే ఉన్నాయి. తండ్రి సామాన్య తాపీ మేస్త్రి గా కుటుంబ పోషణ నిర్వహించుకుంటూనే తన ఖర్చులను భరిస్తున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ తో మొదలైన తన కెరీర్ లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ఖమ్మంలోని వసతి గృహంలో ఉంటూ డిగ్రీ, బ్యాచ్యురల్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి హార్వెస్ట్ పాఠశాలలో పి ఈ టి గా, క్రికెట్ కోచ్ గా విధులు నిర్వహించుకుంటూ సర్దార్ పటేల్ స్టేడియంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ చేస్తుంది. ఎప్పటికైనా అంతర్జాతీయ క్రికెట్ మహిళ టీంలో స్థానం సంపాదించాలని లక్ష్యంతో అలుపెరుగని సాధన చేస్తుంది. తనకు వెన్నంటే ఉంటూ ఆశయానికి ఆసరాగా ఉపయోగపడిన ఆల్ ఇండియా టి20 అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కు కోచ్ మహమ్మద్ మతిన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించాలని ఆమె కోరుకున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా లక్ష్యం వైపు అడుగులు వేస్తున్న చాట్ల మమతకు చేయూతని అందించే దాతలు ముందుకు రావాలని కోరుకుందాం

# అక్రమ ఇసుక,మట్టి తరలిస్తే కఠిన చర్యలు



**భద్రాచలం, మార్చి 15 (మనం న్యూస్)** : భద్రాచలం నందు ట్రేడ్ యూనియన్ పేరుతో అక్రమంగా ఇసుక ,మట్టి తరలించడం చట్టరీత్య నేరం. అటువంటి ట్రేడ్ యూనియన్ పేరుతో కొంత మంది సొంతంగా స్థాపించుకొని అక్రమంగా ఇసుక ,మట్టి తరలిస్తునారు అని పత్రికల ద్వార తెలిసింది. ఇసుక ,మట్టి ఒక చోట డంపింగ్ చేసి అక్కడ నుండి మరొక చోటకు తరలించడం చేసినచో అలా అక్రమంగా ఇసుక ,మట్టి తరలిస్తున వాహనాన్ని సీజ్ చేసి పోలీసు వారికీ అప్పగించును ,తరలించు వారిపై చట్ట పరమైన కటిన చర్యలు తీసుకోబడును. టి ఎస్ ఎం ఎస్ ద్వార తీసుకున్న ఇసుక ,మట్టి కేవలం ఇంటి నిర్మాణానికి మాత్రమే ఇంటి వద్ద డంపింగ్ చేసుకోవలెను.గోదావరి పరివాహక ప్రాంతం లో టీఎస్ఎండిఎస్ వారి అనుమతి లేకుండా ఇసుక ,మట్టి తరలించినచో అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోలీసు వారికి అప్పగించును ,తరలించు వారిపై చట్ట పరమైన చర్యలు ట్రాక్టర్ ఒనేర్స్ ,ట్రాక్టర్ డ్రైవర్స్ ను మా కార్యాలయమునకు పిలిపించి వారి అందరికి ఆదేశాలు జారీచేసి వారి నుండి వ్రాతపూర్వంగా అక్రమ ఇసుక ,మట్టి రవాణా చేసినచో మా యొక్క వాహనమును సీజ్ చేయగలరని వ్రాతపుర్వంగా తీసుకోనైనది.

# క్షయవ్యాధికి విలువైన మందులు ఉచితమే
## – హెచ్ ఈవో సనప గోవింద్




**మధిర, మార్చి 15 (మనం న్యూస్)**:మధిర మండలం లోని మహాదేవపురం గ్రామం ఎస్సి కాలనీ వీధి కూడలి, జన సమూహ ప్రాంతం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున పిహెచ్సి వైద్యులు డా. పృథ్వి ఆధ్వర్యంలో పారా మెడికల్ బృందంచే ప్రధాన మంత్రి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామల్లో పట్టణంలో పలు జన సమూహ ప్రాంతంలో క్షయ వ్యాది గురించి ప్రజలకు సంపూర్ణముగా అవగాహన పరిచినారు. ఈ సందర్బంగా పిహెచ్సి హెచ్ఇఒ సనప గోవింద్ మాట్లాడుతూ క్షయ వ్యాదిపై అందరూ అవగాహన కలిగి ఉండాలి అని, ఒక ప్రాంతంలో ఒక క్షయ వ్యాదిగ్రస్తుడు ఉండి మందులు వాడకుండా వుంటే ఆ ప్రాంతం లో ఒక సంవత్సరం తిరిగి వచ్చే సరికి 15 మందికి ఆ పేషెంట్ ద్వారా దగ్గినప్పుడు తుమ్మి నప్పుడు తుంపర్లు ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది అని తెలిపారు. కనుక వారం రెండు వారాలు మించి విపరీతంగా దగ్గుతో జ్వరం ఆకలి లేక పోవటం బక్క చిక్కి అలసట ఆయాసంగా వుంటే వెంటనే ఆశ కార్యకర్తలు ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి తెమడ పరీక్షలు చేయుంచు కోవాలి అని సూచించి, అవసరం ఐన వారికి తెమడ సేకరణ డబ్బాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ పర్సన్ హెచ్ఎస్ లంకా కొండయ్య, టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ పల్లె దవఖానా సిహెచ్ఒ ఐశ్వర్య, ఎఎన్ఎమ్ జయమ్మ, ఎఎన్ఎమ్ విజయ కుమారి, ఆశ కార్యకర్తలు రాహేలు, నానమ్మ ,ఐకేపీ అంగన్వాడీ జిపి సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**మధిర, మార్చి 15 (మనం న్యూస్)**: మదిర మండలంలోని మాటూరు, చిలుకూరు ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని మధిర పట్టణ ప్రముఖులు, ప్రముఖ సంఘ సేవకులు, రచయిత పుల్లఖండం చంద్రశేఖర్ వితరణ చేసినారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు, నాగేశ్వరరావు, అశోక్, మాటూరు చిలుకూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం గురించి సదస్సు




**సత్తుపల్లి, మార్చి 15 (మనం న్యూస్)** : సత్తుపల్లి స్థానిక జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పై బుధవారం అవగాహన సదస్సును కళాశాల ప్రధానాచార్యులు పానెం రామచంద్ర రావు, అధ్యక్షతన, వాణిజ్య విభాగాధిపతి డా. ఏ. సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న వినియోగదారుల హక్కులు, వస్తు సేవల కొనుగోలు సందర్భంలో పాటించాల్సిన జాగ్రత్తల గూర్చి విపులంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ ఎం. రాంబాబు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా.కె. విజయ్ కుమార్, బంగారి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సిరాం జయంతి ఉత్సవాలు



**మధిర, మార్చి 15 (మనం న్యూస్)**: బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి పల్లెపోంగు విజయ్ అధ్యక్షుడు దరెల్లి రమేష్ అధ్యక్షతన కాన్షిరాం జయంతి కార్యక్రమం బుధవారం మధిర టౌన్ లో అంబేడ్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ సాగు మాట్లాడుతూ కాన్సీరామ్ బహుజనుల కోసం భారతదేశం లో పిఎస్పీ పార్టీ స్థాపించి అణిచివేయబడ్డ కులాలనుంచి సాకలి మంగలి కుమ్మరి ఎరుకల ఏవైతే కులాలు అసెంబ్లీ పార్లమెంటు మెట్లు కూడా ఎక్కని కులాల్ని అసెంబ్లీ పార్లమెంటుకు పంపించిన ఘనత కాన్సిరాం ది అదేవిధంగా భారత దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు మాయావతి నాలుగుసార్లు ముఖ్యమంత్రి చేశారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు జిల్లా మహిళా కార్యదర్శి కోట రజిని, నియోజకవర్గ నాయకులు వంశీ ఆంతోటిశివ చిన్న రామయ్య, ఐటీసీ నాయకులు కనకపుడి కళ్యాణ్ మరియు నరసింహారావు వెంకటేష్, ప్రవీణు తదితరులు పాల్గొన్నారు.

# వి6-వెలుగు,వి6 ఛాన్సె ఆంక్షలు అప్రజాస్వామికం
## – గళమెత్తిన జర్నలిస్టులు...అంబేద్కర్కు వినతిపత్రం



**భద్రాచలం, మార్చి 15 (మనం న్యూస్ )** : వి6-వెలుగు దినపత్రిక, వి6 ఛాన్సె బీఆర్ఎస్ పార్టీ విధించిన ఆంక్షలపై భద్రాచలంలో జర్నలిస్టులు బుధవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సాధన పార్టీగా బీఆర్ఎస్ చేయాల్సిన పనేనా ఇదీ...? అంటూ నిలదీశారు. ఈమేరకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రటరీ ఆకోజు సునీల్కుమార్, గ్రీన్ భద్రాద్రి నాయకులు పెరుమరాజు తిరుమలరావులు కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు బివి రమణారెడ్డి, చారుగుళ్ల రమేష్, తోకల నాగేశ్వరరావు,యర్రంశెట్టి కృష్ణ పోకల శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సోమరౌతు శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, రవికుమార్, పిల్లి రాజు, దిలీప్ కుమార్బాబు, , బందు కిరణ్, లక్ష్మీకాంత్, జయరాం, క్రాంతికుమార్, రంజిత్, రాజాకిరణ్, జి.శ్రీనివాసరావు, పందిళ్లపల్లి వెంకటేశ్వరరావు, సాయి కౌశిక్, సుధీర్, నవీన్, సంపత్,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర, మార్చి 15 (మనం న్యూస్)**: మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరు అయిన 2,52,500 రూపాయల విలువ గల చెక్కులను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ చేతుల మీదుగా పదిమంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్,మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, ఐలూరి సత్యనారాయణ రెడ్డి మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మొదలగు వారు పాల్గొన్నారు

# ఘనంగా మధిరలో నామ పుట్టిన రోజు వేడుకలు



**మధిర, మార్చి 15 (మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలో పార్టీ పట్టణ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .అందులో భాగంగా ముందుగా పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్ళూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వసంతమ్మ మానసిక వికలాంగుల సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అక్కడే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలానే పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మొక్కలు నాటి ఎంపీ నామ నాగేశ్వరరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని ఎస్సీ కాలనీ లో తమ తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పేద విద్యార్థులు గద్దల కళ్యాణ్, గుమ్మ చరణ్ తేజ్ వారి చదువు కోసం తాళ్లూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ క్రింద రూ.5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు అనంతరం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో అబ్బూరి రామకృష్ణ సర్కిల్ లో మండల యూత్ అధ్యక్షుడు అబ్బూరి రామన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, ఎంపీపీ మెండెం లలిత వెంకన్న, మునిసిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు ధీరావత్ మాధవి, గద్దల మాధురి, యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బల్, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, నాయకులు కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, కరివేద సుధాకర్, శీలం వెంకటరెడ్డి,యూత్ విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేంద్ర రెడ్డి, పార్టీ సోషల్ మీడియా విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, కొత్తారి రాఘవరావు, యూత్ విభాగం మండల కన్వీనర్ అబ్బూరి రామన్, జెవి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**వైరా టౌన్, మార్చి 15 (మనం న్యూస్ ) :** ఏప్రిల్ 5వ తారీఖున ఢిల్లీలో రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం, సిఐటియు ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక బ్రాహ్మణపల్లి బోడేపూడి కాలనీలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. రైతులు సంవత్సరకాలం పాటు ఢిల్లీలో బిజెపి ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బిల్లును రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని జరిగిన ఆందోళనలో ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం తోపాటు కార్మికులు బ్రిటిషు కాలం నాటి నుండి అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలు, హక్కులు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఉపాధి హామీ పనికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే దిశగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. వాటినన్నిటిని వ్యతిరేకిస్తూ ఢిల్లీ ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి యధావిధిగా కొనసాగిస్తూ మున్సిపాలిటీ పరిధిలోని కూడా విలీనం అయిన గ్రామాలలో కూడా అమలు చేయాలని, కార్మిక చట్టాలను హక్కులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తారీఖున ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి, సిఐటియు పట్టణ కార్యదర్శి అనుమోలు రామారావు, రైతు సంఘం జిల్లా నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, సిఐటియు పట్టణ నాయకులు వేల్పుల రాములు, గుత్తా వాసుదేవరావు, యనమద్ది రామకృష్ణ, చావా కళావతి, తాటి కృష్ణకుమారి, దేవభక్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

## – సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



**వైరా టౌన్, మార్చి 15 (మనం న్యూస్ ) :** ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం జరుగుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు ఇచ్చారు. బుధవారం సిపిఐ(ఎం) పార్టీ వైరా మండలం ముఖ్య కార్యకర్తలు సమావేశం స్థానిక బోడేపూడి భవనం నందు మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ(ఎం) పార్టీ ఆద్వర్యంలో జన చైతన్య యాత్ర మార్చి 17న ప్రారంభమై మార్చి 29 వరకు జరిగిందని తెలిపారు. జన చైతన్య యాత్రలో భాగంగా మార్చి 22న వైరా పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు కొణిజర్ల మండలం, వైరా పట్టణం, వైరా మండలం పరిసర గ్రామాల నుంచి ఇంటికో బండి, ఇంటికో మనిషితో వైరా పట్టణంలో కదం తొక్కాలని, వైరా పట్టణం ఎర్రమయం కావాలని, అందుకు కార్యకర్తలు అందరూ సైనికులుగా పని చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జన చైతన్య యాత్ర ద్వారా ప్రజలను వివరించి చైతన్య పరచాలని, రానున్న ఎన్నికలలో బిజెపి కూటమిని ఓడించి తీరాలని, అందుకు సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు పూనుకోవాలని అన్నారు. తెలంగాణ గడ్డ పైన బీజేపీ పార్టీని అడుగు పెట్టకుండా చేయాలని, అందుకు సిపిఐ(ఎం) కార్యకర్తలు, సానుభూతిపరులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుక్యా వీరబద్రం, బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, బాణాల శ్రీనివాసరావు, కిలారి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, పారుపల్లి కృష్ణారావు, శాఖ కార్యదర్శులు బాణాల కృష్ణమాచారి, అమరనేని వెంకటేశ్వరరావు, ద్రోణాల నాగేశ్వరావు, మేడా శరాబంధి, జిల్లెల్ల బాలరెడ్డి, దొంతుబోయిన గంటమ్మ, షేక్ రెహనా, షేక్ మజీద్ బి, షేక్ ఫాతిమాబి, సాయిబాబు, యేసు, గుత్తా వెంకటేశ్వర్లు, రామారావు, షేక్ సైదాబీ, ఎనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షాధిముబారక్ చెక్కులను వెంటనే విడుదల చెయ్యాలి

## – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (మనం ప్రతినిధి) :** పేద ముస్లిం వివాహాలకు అందించే షాధీముబారక్ చెక్కులను వెంటనే విడుదల చెయ్యాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా బుదవారం నాడు ఒక ప్రకటనలో అధికారులను కోరారు. స్థానిక కొత్తగూడెం అర్బన్ తహశీల్దార్ పరిధిలో గత ఏడాది క్రితం షాధీముబారక్ పథకానికి లబ్దిదారులు ధరఖాస్తు చేసుకోగా, గత కొద్ది రోజుల కింద మంజూరు కూడా అయినాయని, లబ్దిదారులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూన్నా , అధికారులు మాత్రం చెక్కులను విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు, అధికారులు తక్షణమే మంజూరైవున్న చెక్కులను లబ్ధిదారులకు అందించాలని లేని యెడల సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# వైరాలో ఘనంగా నామ జన్మదిన వేడుకలు

## – తెలంగాణ ఖ్యాతిని పార్లమెంటులో వెలుగెత్తి చాటిన నాయకుడు నామా – ఎంఎల్ఏ రాములు నాయక్




**వైరా, మార్చి 15 (మనం న్యూస్) :** ఖమ్మం పార్లమెంటు సభ్యులు బి ఆర్ఎస్ పార్టీ లోక్సభ పక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ సారధ్యంలో బుధవారం ఉదయం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పార్లమెంటులో వెలిగిత్తి చాటిన నాయకుడు నామా నాగేశ్వరరావు అని కొనియాడారు. మనసున్న మనిషిని మంచితనానికి నిలువెత్తు నిదర్శనం నామా నాగేశ్వరావు అని ఈ సందర్భంగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఢిల్లీ పార్లమెంట్లో చాటి ఇతర రాష్ట్రాల పార్లమెంటు సభ్యులను సైతం తన వాగ్దాటితో ఆకట్టుకొని వారు కూడా వారి రాష్ట్రాల్లో ఇటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఉండాలని కోరుకునే విధంగా తెలియజేసిన మన నామ నాగేశ్వరరావు మన పార్టీ లోకసభ పక్షక నేతగా ఉండటం ఖమ్మం జిల్లా అదృష్టమని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానని అభయమిచ్చే నాయకుడు మన నామ నాగేశ్వరరావు అని ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండే గుణవంతుడని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి వారు తోడ్పాటు అందిస్తున్నందుకు ప్రత్యేకంగా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి,వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ,కొనేజర్ల మండల పార్టీ కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు మచ్చ బుజ్జి, దిశా కమిటీ సభ్యులు కట్ట కృష్ణార్జునరావ్ ,కొనిజర్ల పిఎసిఎస్ చైర్మన్ చెరుకుపల్లి రవి, సింగరేణి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన ఉమా శంకర్, ముత్యాల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి బన్సీలాల్, వైరా టౌన్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, వైరా మండల మహిళా విభాగం అధ్యక్షురాలు యరమల సౌజన్య,ఏరుకూరు మండల రైతుబంధు కన్వీనర్ మేడా ధర్మారావు, సింగరేణి మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పాండ్యా నాయక్ ,కొనిజర్ల మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు బోరా ప్రసాద్అ,జ్మీర వీరన్న, దొడ్డపెన్ని రామారావు, 13వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే బీభ,జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎస్కే లాల్ మహమ్మద్ఏ,న్కూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివ, కౌన్సిలర్ 19వ వార్డు ఇమ్మడి రామారావు, వైరా మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సాధన రామారావు, చల్లా సతీష్ ,యువజన విభాగం అధ్యక్షులు జువాజీ నాగరాజు,టెంపుల్ చైర్మన్ లు చింతలపు రాంబాబు, ఎనగంటి కృష్ణ,మిట్టపల్లి సత్యంబాబు, టౌన్ పార్టీ నాయకులు మరికంటి శివ, పనితి సురేష్ ,మనోహర్, కర్నాటి హనుమంతరావు, వైరా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల మురళి, తోటకూరి రాంబాబు, దొడ్డపిండి రామారావు, వాంకుడోత్ నరేష్ ,వైరా మండల కార్మికుల విభాగం అధ్యక్షులు గంగ దేవల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నామకు రాష్ట్రపతి , సీఎం కేసీఆర్ జన్మ దిన శుభాకాంక్షలు

**ఖమ్మం, మార్చి 15 (మనం బ్యూరో) :** బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుకు పెద్ద ఎత్తున జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు ప్రముఖులు బుధవారం నామకు ప్రత్యేక సందేశాలు పంపారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశం పంపారు. భగవంతుడు మంచి ఆరోగ్యం, ఆనందం ఇవ్వడంతో పాటు అనేకేళ్ళు దేశానికి నిరంతరం అంకితభావంతో సేవా చేయాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.అలాగే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కూడా నామకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సీఎం కేసీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు. భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా ప్రత్యేక సందేశంలో నామ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం: పి డి ఎస్ యు



**మణుగూరు, మార్చి 15 (మనం న్యూస్) :** మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో టీఎస్ పిఎస్సి పేపర్ లికేజ్ ను నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు)ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి జే,గణేష్ జిల్లా నాయకులు ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ టీఎస్ పిఎస్సి ఏ ఈ పేపర్ మరియు గ్రూప్1 ప్రిలిమనరి లికేజ్ వ్యవహారం ప్రభుత్వం ఆడుతున్న నటకమని,లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో నేడు తెలంగాణ ప్రభుత్వం ఆటలాడుతున్నదని అన్నారు. ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్ ల పేరుతో నిరుద్యోగుల దగ్గర రుసుములు వసూలు చేయడమే కాక నేడు పేపర్ లికేజ్ పేరుతో రాష్టం లో గందరగోళ పరిస్థితి నెలగొందని వారు అన్నారు. టీఎస్ పిఎస్సి పేపర్ లికేజ్ వ్యవహారం లో సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని అంతే కాకుండ పేపర్ లికేజ్ విషయం లో నిర్లక్ష్యంగా వ్యవరించిన టీఎస్ పిఎస్సి సెక్రటరీ బి.జనార్ధన్ రెడ్డి నీ వెంటనే బర్తరఫ్ చెయ్యలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు,హారిక, సాయి జోతిక, శిరీష,సమీరా, సాధికా, అరుణ్, మహేష్, శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంఘీభావం



**పినపాక, మార్చి 15 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం నుండి గురువారం అదిలా బాద్ జిల్లా నుండి పీపుల్స్ మార్ట్ పాదయాత్రకు సంఘీ భావంగా బుధవారం నియోజకవర్గ నుండి సుమారు 100 మంది కార్యకర్తలతో వెళ్తున్నారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు చక్రవర్తి, చందా సంతోష్, పినపాక మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హాథ్ జోడోయాత్ర విజయవంతమైన సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్ట్ పాదయాత్ర అంతకు రెట్టింపుగా విజయవంతం చేసి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లంకొండ వాసుదేవ్ బషీరుద్దీన్, బుజ్జిబాబు, మదర్ సాహెబ్ పాల్గొన్నారు

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్సిరామ్ 89వ జయంతి వేడుకలు



**బోనకల్, మార్చి 15 (మనం న్యూస్) :** బహుజన సమాజ్ పార్టీ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాన్యవర్ కాన్సిరామ్ 89వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అధ్యక్షులు గంధం వంశీ, అంతోటి శివకృష్ణ అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ చిట్ట చివరి నున్న అట్టడుగు వర్గాలకు ప్రతిఫలాలు తక్కాలంటే అట్టడుగు వర్గాల వారుకి రాజకీయ అధికారం చేపడితేనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు మహిళా కన్వీనర్ బానోతు రజిని మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె పొంగువిజయ్ నియోజకవర్గ అధ్యక్షులు దారెల్లి రమేష్ ముదిగొండ మండలం అధ్యక్షుడు కొప్పుల చిన్న రామయ్య పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనది

### గౌతమ్ పూర్ లో మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (మనం ప్రతినిధి) :** దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, మహిళలను ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, ఎక్కడ మహిళలు పూజించబడతారో అక్కడ ఐశ్వర్యం ఉంటుందని, దేశ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర అని, ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎస్ఎస్ఓ రమణారెడ్డి, మండల వైస్ చైర్మన్ మల్లికార్జునరావు, ఎంపీటీసీ రుక్మిణి, సర్పంచ్ పోడియం సుజాత, ఉప సర్పంచ్ రవి, బిఆర్ఎస్ నాయకులు అజీస్ ఖాన్, టీబీజీకేస్ నాయకులు కాపుకృష్ణ, యూత్ అధ్యక్షులు కన్నె, రాసపల్లి ప్రసాద్, మామిడి రాజేశ్వరరావు, మజీద్, దొమ్మేటి నాగేశ్వరరావు, కొయ్యాడ శ్రీనివాస్, కాపు సత్యన్నా మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, ఆర్గనైజర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

### – సోషల్ మీడియా అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్.



**కరకగూడెం, మార్చి 15 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఇనపాక శాసనసభ్యులు రేగ కాంతారావు గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా సభ్యులు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కరకగూడెం మండల బీ ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు రావుల సోమయ్య సోషల్ మీడియా అధ్యక్షుడు చిట్టి మల్ల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సోషల్ మీడియా సభ్యులు సైనికుల పని చేయాలని వారు అన్నారు గ్రామాలలో అభివృద్ధిపై చర్చ జరిగే విధంగా ప్రజల ముందుకు సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలని వారు తెలిపారు. 16 పంచాయతీల సోషల్ మీడియా సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మారుమూల గ్రామాలలో సైతం మార్కుతో పత్తి గ్రామంలో సిసి రోడ్డు పనులు పూర్తి చేశామని మండల వ్యాప్తంగా 80% పనులు ఇప్పటికే పూర్తి చేసుకున్నామని మిగతా పనులు కూడా ఎన్నికల సమయానికి పూర్తవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ టెంకి పూర్ణ చంద్రశేఖర రావు, సిద్ది సునీల్ జాడి నాగరాజు, గిద్ది సాయి, పోడియం సురేష్, లాలయ్య, ధర్మవరపు సంతోష్, సాంబయ్య, కోటేశ్వరరావు, కావేరి శ్రీను, మైపాముకుందరావు గోగు వెంకట్ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**కారేపల్లి, మార్చి 15 (మనం న్యూస్) :** ఖమ్మ పార్లమెంట్ సభ్యులు నామానాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు కారేపల్లి మండల నుండి బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్వర్యంలో భారీగా మండల శ్రేణులు పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా రక్తదానం చేసి నామానాగేశ్వరరావు మీద అభిమానం చాటుకున్నారు. ఈసందర్భంగా ఉమాశంకర్ రక్తదానం చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు ఎంపిటిసిలు ధారావత్ పాండ్యానాయక్, శివరాత్రి పార్వతిఅచ్చయ్య, సర్పంచ్‌లు బాణోత్ కుమార్, మొగిలి ఆదినారాయణ, కుర్సం సత్యనారాయణ, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీరా వీరన్న, తొటకూరి రాంబాబు, నర్సింగ్ శ్రీనివాస్‌రావు, అడపా పుల్లారావు, కడియాల రాజు, దమ్మాలపాటి ప్రసాద్, సొసైటీ డైరెక్టర్లు దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్యా రాంకిశోర్, యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, గ్రామశాఖా అధ్యక్షులు బాణోత్ వీరన్న, సతీష్, అరుణ్‌కుమార్, అంగోత్ ఠాగూర్, బాణోత్ ప్రసాద్, గణేష్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**కారేపల్లి, మార్చి 15 (మనం న్యూస్) :** ఇంటర్ మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షాకేంద్రాల ఛీఫ్ సూపరిండెంట్‌లు ఏ మోహన్, రాంప్రసాద్‌లు తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో కారేపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వజూనియర్, ఆదర్శ, కేజిబివి, మైనార్టీ, తెలంగాణ సంక్షేమ కళాశాల గాందీనగర్ కళాశాలలకు చెందిన 1075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 250మంది విద్యార్థులను కేటాయించగా 238 మంది విద్యార్థులు హాజరుకాగా 12మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారన్నారు. ఆదర్శ కళాశాలలో 299 మంది విద్యార్థులను కేటాయించగా 281మంది విద్యార్థులు హాజరుకాగా 18మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేశారు, ఉదయం 8గంటల నుండి విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించారు. నిమిషం నిబంధన అమలు కావడంతో విద్యార్థులు నిర్ణీత సమయానికి కంటే ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.

# రూరల్ అభివృద్ధి పనులకు నిధులు కోసం వినతిపత్రం అందజేత

**ఖమ్మం రూరల్, మార్చి 15 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం బి ఆర్ యస్ పార్టీ ఆఫీస్ నందు సూడా చైర్మన్ బచ్చు విజయకుమార్ ని కలిసి ఖమ్మం రూరల్ లో వివిధ గ్రామలకు అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ శ్రీమతి బెల్లం ఉమా రూరల్ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్ రూరల్ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ ముత్యం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు...



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేసిన ఎస్సై

**కారేపల్లి రూరల్, మార్చి 15 (మనం న్యూస్)** :మండల పరిధిలోని గేటుకారేపల్లిలో పంచాయతీలోని మేకలతండా ఆశ్రమపాఠశాల పదవతరగతి విద్యార్థులకు బుధవారం కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అల్ఇన్వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పదవతరగతి పరీక్షలు దగ్గరపడుతుండంతో విద్యార్థుల సౌకర్యార్ధం కస్తూరి ఫౌండేషన్ సహాకరంతో 70మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ విద్యార్థులు పదవతరగతిలో మార్కులు సాధించడానికి చదివే క్రమంలో మానసిక ఒత్తిడికి లోనౌతుంటారని, ఇష్టంగా ఒక క్రమ పద్దతి ప్రకారం చదివితే మాసిక ఒత్తిడి జయంచి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. పరీక్షల దగ్గరపడుతున్న క్రమంలో సమయాన్ని ఎంతజాగ్రత్తగా వినియోగించుకున్నామనే అంశం ప్రధానమైనదని, ఉపాధ్యాయుల బోధించే పాఠ్యాంశాలు శ్రద్దగా వినాలన్నారు. విద్యార్థులకు అల్ఇన్వన్ అందచేసేందుకు సహకరించిన కస్తూరి ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుల్లారావు

**మధిర, మార్చి 15 (మనం న్యూస్):** మధిర కోర్టు నందు బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా న్యాయవాది బోజడ్ల పుల్లారావు, ప్రధాన కార్యదర్శి చావలి రామరాజుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు , ప్రధాన కార్యదర్శి లకు పలువురు న్యాయవాదులు, స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. తమ మీద నమ్మకం ఉంచి తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన వారు పేర్కొన్నారు.







# గడ్డి మందు తాగి యువకుడు మృతి

**ఆళ్లపల్లి, మార్చి 15 (మనం న్యూస్) :** గడ్డి మందు తాగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది, ఆళ్లపల్లి ఎస్ఐ రతీష్, అరుణ్ కుమారులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మర్కోడ్ గ్రామానికి చెందిన కీసరి బాబు రెడవ కుమారుడు కీసరి ప్రవీణ్ సోమవారం మంగపేట మండలం సంగంపల్లి గ్రామంలో ఓ వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్నా క్రమంలో వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు కింద పడి గాయాల పాలయ్యారు, విషయం తెలుసుకున్న తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై గడ్డి మందు తాగాడు, గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ కు తరలించరు, మంగళవారం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకై వరంగల్ ఎంజిఎంకు తరలించారు, మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ ప్రవీణ్ మృతి చెందాడు. ఎస్ఐ అరుణ్ కుమార్ స కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు..



# భట్టి చొరవతో కట్టలేరు నదికి సాగర్ జలాలు

**ఎర్రుపాలెం, మార్చి 15 (మనం న్యూస్) :** స్థానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో కోంద్రుపాడు ఎస్కేప్ నుండి సాగర్ జలాలు కట్లేరు నదికి విడుదల చేసినారు.నీటి విడుదల చేయించుట కొరకు మంగళవారం కొంద్రుపాడు ఎస్కేప్ వద్దకు ఎర్రుపాలెం మండలం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు వెళ్లి నీటి విడుదల చేయించినారు. వీరి వెంట రైతులు దారా శేషగిరరావు,పాశం రవి, లక్కిరెడ్డీ కృష్ణారెడ్డి,పాశం పుల్లయ్య ఉన్నారు.

# ఢిల్లీలో నామా నాగేశ్వరావు జన్మదిన వేడుకలు

## – కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మంజిల్లా ఎంపీపీలు

**తల్లాడ, మార్చి 15 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా వివిధ మండలాల చెందిన ఎంపీపీలు ఢిల్లీలో ఎంపీ, పార్లమెంటరీ పక్ష నేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించార నామా చేత కేక్ కట్ చేయించారు₹ అందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భవిష్యత్తులో మంచి ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవలో నిత్యం గడపాలని₹ ఆయన నేతృత్వంలో పనిచేయడానికి మేమంతా సంసిద్ధంగా ఉన్నామని₹ ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు₹ తరువాత మండలాలు వారిగా ప్రతి ఒక్కరూ శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందించి నామా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశార ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు సామినేని హరి ప్రసాద్,తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,వేంసూర్ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వర్లు.ఈ బృందంలో ఎంపీపీలు,మరియు సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు ఎల్.వినీల్ కుమార్ ( పెనుబల్లి )కొపూరి పూర్ణయ్య ( చింతకాని ), బాణోత్ శ్రీనివాస్ ( కూసుమంచి ),బొడా మంగీలాల్ ( తిరుమలాయపాలెం ),



భూక్యా గౌరీ,భూక్యా లాల్య ( రఘునాధపాలెం),వజ్జా రమ్య,వజ్జా శ్రీనివాసరావు ( నేలకొండపల్లి ),దొడ్డా హైమావతి,దొడ్డా శంకర్ రావు( సత్తుపల్లి ),కోట పావని,వేల్పుల భాస్కర్ రావు ( వైరా ),మాలోత్ శకుంతల, మాలోత్ కిషోర్( సింగరేణి ), దేవరకొండ శిరీష,దేవరకొండ చిరంజీవి( ఎర్రుపాలెం ), కంకణాల సౌభాగ్యం, కంకణాల గోపాలరావు ( బోనకల్ ),బాణోత్ సునీత, బాణోత్ రాందాస్ ( కామేపల్లి) తదితరులు ఉన్నారు.....

# తల్లాడ లో ఘనంగా ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**తల్లాడ, మార్చి 15 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిషత్ కార్యాలయం లో , ఖమ్మం పార్లమెంటు సభ్యులు, పార్లమెంటరీ పక్ష నేత నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో...వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి.భద్ర రాజు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అయిలూరి.ప్రదీప్ రెడ్డి,సర్పంచ్లు జొన్నలగడ్డ.కిరణ్ బాబు,ఓబుల. సీతారామిరెడ్డి,కోసూరి.వెంకట నరసింహారావు,జోనల్ చైర్మన్స్ కేతినేని.చలపతిరావు,బద్ధం.కోటి రెడ్డి,మాజీ సర్పంచ్ ముప్వా.మురళి,మండల కో.ఆ పెక్షన్ సభ్యుడు టఋ.ఈసుబ్,యస్.సి.సెల్ మండల ప్రధాన కార్యదర్శి వరపర్ల. ఉదయ్, బి. ఆర్. యస్ పార్టీ మండల ఉపఅధ్యక్షులు చల్లా. నాగులు, బి. ఆర్. యస్ టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు సంఘసాని.



శ్రీను, ఉద్యమ నాయకులు మోదుగు. ఆశీర్వాదం, బి. ఆర్. యస్ నాయకులు తూటరి. వెంకటి, నల్గొండ. శేషయ్య,వనిగండ్ల. అశోక్,బి. ఆర్. యస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి. నరేష్ రాజు,ఉపసర్పంచ్స్ వజ్రాల. రామిరెడ్డి, శీలం. ముత్త రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

**దమ్మపేట, మార్చి 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందంగా నామా నాగేశ్వర పుట్టినరోజు వేడుకలను దమ్మపేట బీఆర్ఎస్ మండల కమిటీ. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నానని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో,ఎంపీపీ సోయ్యం ప్రసాద్ ,దిశ జిల్లా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ ,మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు ,యువజన విభాగ రాష్ట్ర నాయకులు పర్వతనేని రామకృష్ణ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు ,ఉప సర్పంచ్ దారా యుగుందర్ పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డైరెక్టర్ కొయ్యల అచ్చుతరావు ,కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే ,మండల కార్యదర్శి దొడ్డా రమేష్,నాయకులు అబ్దుల్ జిన్నా ,బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు వెంపాటి భరత్ కుమార్,పండురీ వీర బాబు, బి ఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సత్తుపల్లి, మార్చి 15 (మనం న్యూస్) :** జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సత్తుపల్లి నందు జరిగిన ఒక కార్యక్రమంలో ఇదే కళాశాలలో గతంలో దశాబ్దానికి పైగా జంతు శాస్త్ర అధ్యాపకునిగా పని చేసిన డాక్టర్ వి. కృష్ణ కుమార్ డ్రగ్ అబ్స్ అమాంగ్ యూత్' అనే అంశం పై ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ఫలితాల గురించి, వాటికి యువత దూరంగా ఉండవలసిన అవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు . ఈ సందర్భంగా ఆయన తాను ఎనభయ్యావ దశకంలో ఆ కళాశాలలో పని చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ వృక్ష శాస్త్ర అధ్యాపకులు ఏఆర్కే నేతాజీ, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్శ్రీ యన్. శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, యన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. బంగారి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. విజయ



కుమార్, అధ్యాపకులు యం.రాంబాబు, రవి కుమార్, మరియు కొందరు కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

# పేదోడి సొంతిటి కలను నెరవేర్చండి

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
## – తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత
## – సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం దిగ్బందం ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (మనం ప్రతినిధి)** :పేద వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వ చర్యలు వేగవంతం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, రూ.3లక్షల పథకం అమలు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలను సరిచేసి నిజమైన పేదలకు న్యాయం చేయాలని, ఇండ్లకు అర్హత పొందిన వారికి గృహవసతి కల్పించాలని డిమాండ్ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారాన్ని మూసివేసి దిగ్బందించి ధర్నా నిర్వహించారు. పట్టణంలోని వివిధ బస్తీల నుంచి తరలివచ్చిన పేద వర్గాల నినాదాలతో కార్యాలయ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిదిగా హాజరైన కూనంనేని పేదలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరుగుతుందే తప్ప పేదల బ్రతుకుల్లో మార్పులు రావడం లేదని, ఎన్నో ఏండ్లుగా పేదలకు ఉండేందుకు గూడు కల్పించే విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇడ్లు, రాజీవ్ గృహకల్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెలోలదీస్తున్నారని ఆరోపించారు. పట్టణ పేదలకోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపనలు ఏండ్లు గడుస్తున్నా నిర్మాణాలు పూర్తి చేయకపోవడం పేదలపట్ల పాలకులకు ఉన్న నిర్లక్ష్యం స్పష్టమవుతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టకుండా అరకొర నిర్మాణం చేపట్టడం పేదలను మోసం చేయడమేనన్నారు. పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలకు అధికార యంత్రాంగమే భాద్యత వహించాలని, తప్పులను సరిచేసి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హత సాధించి డ్రాలో ఇండ్లు పొందని వారికి పాతకొత్తగూడెం, రామవరం, ప్యూన్ బస్తి తదితర ఏరియాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షల పథకాన్ని అమలు చేయాలని, రైల్వే నిర్వాసితులకు ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు దశాబ్దాల క్రితం ఇక్కడికి వచ్చి స్థిరపడిన వలస కుటుంబాలకు, ఇతర పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహశల్దార్కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జి.నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, కె.రత్నకుమారి, కౌన్సిలర్లు, నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ళ శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, గోనె సురేష్, పెయ్యాల రంగారావు, పాటి మోహన్, గుగులోత్ నగేష్, దాట్ల శ్రావణ్, వి. హరినాద్, గుత్తుల శ్రీనివాస్, షాహీన్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి,షమీమ్, అఖ్తర్, కాటూరి రాము, లింగేష్, కె. జోసఫ్, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయండి



**ఇల్లందు, మార్చి 15 (మనం న్యూస్)** : ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్ నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కాంగ్రెస్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తున్న బిజేపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలను చరమగీతం పాడేందుకు,రాష్టంలో జరుగుతున్న అవినితిని ప్రజా గోంతుక గా నిగ్గదీసి అడిగేందుకు,రాష్టంలో మరలా కాంగ్రెస్ పార్టికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, సోనియమ్మ,ఇందిరమ్మ రాజ్యం తీసుకు వచ్చేందుకు తెలంగాణ రాష్ణ కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు మల్లు భట్టివిక్రమార్క చేయనున్న పాదయాత్ర కు రాష్టం తో పాటుగా ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ఇల్లందు టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,గార్ల మండల పార్టీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు,ఇల్లందు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరిక్రిష్ణ,కాయం రమేష్ తదితరులు పాల్గొన్నారు....

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, మార్చి 15 (మనం న్యూస్)**: వేంసూరు, లింగపాలెం గ్రామానికి చెందినా వెల్ది సత్యనారాయణ అనారోగ్యానికి గురై కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొగా వారిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించిన సందర్భంలో వైద్యానికి అయిన ఖర్చులు తాలూకా బిల్లులను తమ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలపగా ఎమ్మెల్యే చొరవతో మంజూరు అయిన 4 లక్షల 40 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కు స్వయంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెల్ది సత్యనారాయణ కి వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. కొన్ని రోజుల క్రితం గతంలో మంజూరు అయినా 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**బోనకల్, మార్చ్ 15 (మనం న్యూస్)** : మండల పరిధిలోని పెద్దబిరవల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు చింతచెరు కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు యనమద్ది సత్యనారాయణ, ఎంపిటీసీ కర్లకుంట దేవమణి , హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పంచాయతీ కార్యదర్శి గుడికందుల కోటేశ్వరరావు వార్డు మెంబర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ దీపిక ఆశాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ .....
## – సిపిఎం ఆధ్వర్యంలో 17న జన చైతన్య యాత్ర
### – పోస్టర్ను ఆవిష్కరించి గోడ పత్రికను అంటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా




**ఖమ్మం, మార్చి 15 (మనం న్యూస్)** : మతోన్మాద బిజెపి ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ అఖిల భారత కమిటి పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్రలు మార్చి 17 నుండి 29వ తేదీ వరకు జరుగుతున్నాయి. ఇట్టి జన చైతన్య యాత్ర వాల్పోస్టర్ను సిపిఎం జిల్లా కార్యదర్శి ఆవిష్కరించి గోడ పత్రికను సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నందు అంటించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ దేశంలో 23 కోట్ల మందిని పేదలుగా మార్చారని విమర్శించారు. 2014లో 410 రూ.లు వున్న గ్యాస్ బండ నేడు 1150 రూ.లకు పెరిగిందని అన్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల కార్పొరేట్లు వేల కోట్ల రూపాయలు లాభాలు పోగేసుకుంటున్నాయని అన్నారు. లక్షల కోట్లు ఖర్చు పెట్టి బలోపేతం చేసిన ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు అమ్మివేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. భూములను, మార్కెట్లను, పరిశ్రమలను, ఉపాధి కల్పించే రంగాలను పూర్తిగా కార్పొరేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. మోడీకి అత్యంత ఆప్తుడైన అదాని బిజెపి అండతో ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నాడని విమర్శించారు. దీని వలన సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలు పాటిస్తూ విద్యలో జ్యోతిష్యాన్ని, సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చారని, ఒకే మతం అంటూ హిందూయేతర మతాలపై దాడులు సాగిస్తున్నారని విమర్శించారు. దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బిసిలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ చివరకు న్యాయ వ్యవస్థను కూడా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోడీ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఆరెస్సెస్ నాయకులతో నింపి రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. మార్చి 17న ప్రారంభమయ్యే 3 యాత్రలలలో ఒక యాత్రను సిపిఎం అఖిల భారత కమిటి ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారు హన్మకొండలో ప్రారంభిస్తారని తెలిపారు. ఈ యాత్ర ఖమ్మం జిల్లాలో మార్చి 21 న ఏన్కూరు మండలంలో ప్రవేశించి మార్చి 25న నేలకొండపల్లి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, మేధావులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# జె .వి ఆర్ ఐటిఐలో అప్రంటీస్, జాబ్ మేళా

**సత్తుపల్లి టౌన్, మార్చి 15 ( మనం న్యూస్ )**: జె .వి ఆర్, ఐ .టి.ఐ కాలేజీ నందు మార్చి 17 ఉదయం 10:00 గంటలకు ఐ.టి.ఐ పాస్ అయిన ఎలక్ట్రిషన్ , ఫిట్టర్, డీజిల్ ట్రేడుల అభ్యర్థులకు వివిధ పరిశ్రమలలో అప్రంటీషిప్. ఉద్యోగ అవకాశాల కొరకు అప్రంటేష్ / బాబేమేళా ట్రైనింగ్ జిల్లా కన్వీనర్ ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడును . ఈ జాబ్ మేళాలో హైదరాబాద్ ఎం ఎన్ సి కంపెనీ, ఎం ఆర్, లోకల్ కంపెనీ హెచ్ ఆర్ లు పాల్గొంటున్నారు అని కాలేజీ యాజమాన్యం తెలిపారు . ఇందు నిమిత్తం ఐ .టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు వారి సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలతో అప్రంటీస్ / జాబ్ మేళాకు హాజరు కాగలరు . ఈ అవకాశాన్ని ఐ .టి.ఐ పాస్ అయిన వారు అందరూ సద్వినియోగం చేసుకోగలరని ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# నామ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన లైన్స్ క్లబ్ ఆప్ గోల్ చాట్ల



**పాల్వంచ టౌన్, మార్చ్ 15 (మనం న్యూస్)** : కేటిపిఎస్ కాంప్లెక్స్ లో ఖమ్మం ఎంపీ శ్రీ నామా నాగేశ్వరరావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్ పాల్వంచ అధ్యక్షుడు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసొసియేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు చాట్ల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, మొక్కలు మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. అనంతరం దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఢిల్లీలో ఘనంగా నామ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఖమ్మం జిల్లా ఎంపీపీలు

**తిరుమలాయపాలెం, మార్చి 15 (మనం న్యూస్)** : ఖమ్మం పార్లమెంట్ సభ్యులుబీ ఆర్ యస్ లోకసభ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు పుట్టినరోజు జన్మదిన వేడుకలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు గత వారం రోజులుగా ఢిల్లీలో వివిధ ప్రదేశాల సందర్శిస్తున్న ఖమ్మం జిల్లా ఎంపీపీలు నామా నివాసానికి వెళ్లి బొకేలిచ్చి కేక ని కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నామకు పుష్పగుచ్చం అందజేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో మతతత్వ బిజెపి పార్టీని అడ్డుకుంటాం

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**తిరుమలాయపాలెం, మార్చి 15 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో మతతత్వ బిజెపిని అడ్డుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు బుధవారం పిండిప్రోలు గ్రామంలో కీర్తిశేషులు దొండేటి పుల్లయ్య భవనములో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు పాల్గొని ప్రసంగించారు వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో కుల మతాల కతీతంగా సహజీవనం కొనసాగిస్తున్న ప్రజలను మతతత్వం పేరుతో చీల్చి ప్రజల మధ్యలో వైరుధ్యాలు సృష్టిస్తూ మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టనీయమని ఆ యొక్క చర్యలను అడ్డుకుంటామని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు అట్లాగే దేశంలో ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ బడా పెట్టుబడుదారులకు ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెడుతుందని కార్మికుల హక్కులను కాలరాస్తూ దేశంలో ప్రజా సొమ్మును లూటీ చేస్తుందని ఆ యొక్క ప్రభుత్వాన్ని గద్ద దించటం కోసం బిజెపి చర్యలు వివరించటం కోసం ఈ నెల 17వ తారీకు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క క్యాత్రలో ప్రజలను చైతన్యవంతం చేసి బిజెపిని తెలంగాణలో అడ్డుకుంటామని ఆయన అన్నారు ఈ యొక్క సమావేశంలో సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను నాగటి సురేష్ దొండేటి నిర్మల్ రావు శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్ పప్పుల ప్రసాద్ వేగినాటి వెంకట్రావు పద్మనాభల సుధాకర్ పిట్టల పాపారావు రామన బోయిన రవి తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు తాటికొండ ధర్మ చారి తదితరులు పాల్గొన్నారు

# 'నామా' హృదయం ఒక తెల్ల కాగితం..

## ఆయన సుగుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి..

## ఎంపీ నామ జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్



**వైరా, మార్చి 14 (మనం న్యూస్) :** ఎంపీ నామా నాగేశ్వరరావు హృదయం ఒక తెల్ల కాగితమని, మంచి వ్యక్తిత్వం కలిగిన ఆయనను ఆ దేవుడు ఆకాశమంత ఎత్తుగా ఆశీర్వదించాడని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వ్యాఖ్యానించారు వైరా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అధ్యక్షతన జరిగిన ఎంపీ నామ జన్మదిన వేడుకల కు వైరా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎంపీ నామ వ్యక్తిత్వాన్ని గూర్చి పలు విషయాలను ప్రస్తావించారు నామా గూర్చి ఎంత మాట్లాడినా తక్కువేనని ఆయన సుగుణాలను అందరూ అలవర్చుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు సామాన్య జీవితం నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం కటోర శ్రమ సంకల్పబలం ఆయనను అత్యున్నత స్థానానికి చేర్చిందన్నారు నామాకు తాను మెచ్చిన నచ్చిన నాయకుడి అడుగుజాడల్లో విశ్వాసపాత్రుడుగా పనిచేయటం ఆయన సుగుణంలో గొప్పదని అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ పార్లమెంటరీ నేతగా ఆయనకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు తెలంగాణ ప్రసిద్ధిని విశిష్టతను దేశమంతా తెలియజెప్పే క్రియాశీలక పాత్ర నామా పోషిస్తున్నారన్నారు అందుకే కెసిఆర్ కు కళ్ళు చెవులుగా వ్యవహరించే నేతగా నామ గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన ప్రశంసించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నామా నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం నామ అభిమానులు ఆయన వ్యక్తిత్వాన్ని గూర్చి కార్యకర్తకు ఇచ్చే ప్రాధాన్యతను వివరించారు ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ,జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్ ,పట్టణ ,మండల రూరల్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునురావు, జిల్లా నాయకులు మచ్చా బుజ్జి, కౌన్సిలర్ అండ్ సీనియర్ నాయకులు డాక్టర్ కోటయ్య,కారేపల్లి మండల అధ్యక్షులు ఉమాశంకర్ ,కొనిజర్ల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా సాహెబ్,ఎంపీటీసీ ప్రసాద్,మైనార్టీ సెల్ విభాగం నాయకులు ఎస్కే సైదా, మండల కోశాధికారి రత్నరాజు, గోపారం సొసైటీ చైర్మన్ చెరుకమల్లి రవి, పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు ,మరికంటి శివ ,ఎదునూరు శ్రీను, సూర్యదేవర శ్రీధర్,ఏనుకూరు నాయకులు ధర్మ, చాపల సురేష్ ,దాసరి శ్రీను ,వాసు. తదితరులు పాల్గొన్నారు..

# ఇల్లందు సింగరేణి జెకె ఒసి పని ప్రదేశాలను పరిశీలించిన టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ రంగనాథ్.



**ఇల్లందు మార్చి 15 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి జె కే ఓ సి పని ప్రదేశాలనుటీబీజీకేఎస్.ఉపాధ్యక్షుడు యస్.రంగనాథ్. గని సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్ తో కలిసి పరిశీలించారు. త్వరలో సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘ ఎన్నికలు జరగనున్నాయని టీబీజీకేఎస్ గుర్తింపు సంఘాన్ని తిరిగి కైవసం చేసుకోవడానికి తన వంతు బాధ్యతగా రంగనాథ్ తనదైన శైలిలో గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడిగా సింగరేణి సంస్థలో పని ప్రదేశాలను పరిశీలిస్తూ కార్మికులను పలకరిస్తూ వారి కనీస అవసరాలను తెలుసుకుంటూ గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలుపొందడానికి కృషి చేస్తు. జెకె ఓసి కాలపరిమితిని పెంచేందుకు సింగరేణి యాజమాన్యం చేస్తున్న ప్రణాళికలను, ఈ సందర్భంగా పని ప్రదేశాలలో తీసుకుంటున్న జాగ్రతలు, ఓబి ఏరియాలలో జరుగుతున్న పనులు, కోల్ బెంచ్ లో గాలరీ ల దగ్గర తీసుకుంటున్న జాగ్రత్తలు పరిశీలించారు. క్వారీలో లైటింగ్ ఏర్పాట్లు, మొబైల్ లైటింగ్ ఏర్పాట్లు పని ప్రదేశాలలో లైటింగ్ లక్స్ సరిపడా వున్నాయా లేదా అని తెలుసుకున్నారు. తరువాత కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నిన్న ప్రొడక్షన్ డే సందర్భంగా అత్యధికంగా 15 వేల ప్రొడక్షన్ సాధించిన జె కే ఓ సి కార్మికులను రంగనాథ్ అభినందించారు. అలాగే అత్యధికంగా ఎ రిలే కార్మికులు 5100 టన్నుల బొగ్గు తీసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిచారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి ఉత్పాదకత లో ఇలందు ఏరియాను ముందు ఉంచేందుకు ఈ పదిహేను రోజులు ముఖ్యమని ప్రతిఒక్కరూ సంస్థ లక్షసాధనకు కృషి చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్ తో పాటు సింగరేణి అధికార యంత్రాంగం పాల్గొన్నారు....

# లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత .. ఎంపిపి సోనా మధ్య వాగ్వివాదం

## – నాలుగేళ్ళుగా జెడ్పీటీసీ ఛాంబర్ కేటాయించటం లేదని ఆవేదన



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 15 (మనం ప్రతినిధి) :** లక్ష్మీదేవిపల్లి జడ్పిటిసి మేరెడ్డి వసంత గడిచిన నాలుగు సంవత్సరాలుగా జెడ్పీటీసీగా ఉంటున్నప్పటికీ, నేటికీ ప్రజా సమస్యల పరిష్కరించే దిశలో తనకు మండల పరిషత్ కార్యాలయంలో ఒక ప్రత్యేక ఛాంబర్ ను ఏర్పాటు చేయలేదంటూ, నాలుగు సంవత్సరాలుగా, గొంతెత్తి ఘోషిస్తున్నా, జిల్లా అధికారులు స్పందించి మండల అధికారులకు చెప్పినప్పటికీ, నేటికీ ప్రత్యేక ఛాంబర్ కేటాయించకపోవడంతో అధికారుల పనితీరు ఏ వర్గ ప్రయోజనాలకు కాపాడుతున్నాయో అర్థమవుతుందని లక్ష్మీదేవిపల్లి సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన సంగతి పాఠకులకు విదితమే. కాగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్రసమావేశం అనంతరం లక్ష్మీదేవిపల్లి మండల యంపిపి సోనా, జడ్పిటిసి మేరెడ్డి వసంతల మధ్య మరలా వాగ్వాదానికి చోటు చేసుకుంది. మాట మాట పెరిగి తీవ్రస్థాయికి వెళ్ళింది. జడ్పిటిసి గా గెలిచి నాలుగేళ్లు అయినా నాకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదంటే జడ్పీ చైర్మన్ కు చెప్తుండగా, ప్రత్యేక ఛాంబర్ కావాలంటే ముందు నన్ను అడగాలని ఎంపీపీ సోనా అన్నారు. చావనన్నా చస్తా కానీ మీ దగ్గరికి వచ్చి అడగనని జడ్పిటిసి అన్నారు. అయితే ని ఇష్టం చావు అని సోనా అనడంతో ఇద్దరిమధ్య కొద్దిసేపు వాగ్వాదానికి జరిగింది. ఇదంతా జడ్పీ చైర్మన్ ముందే జరగడంతో ఎవరికైనా రాజకీయంలో పదవి ఐదేళ్ల మాత్రం ఉంటుందని వారిద్దరికీ నచ్చజెప్పి ఈ గొడవ సద్దుమణిగిచ్చారు.

# ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రామారావు సస్పెండ్

**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 15 (మనం ప్రతినిధి) :** జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ రామారావును సస్పెండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఎంపిక

**సత్తుపల్లి, మార్చి 15 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమన్ క్యాపిటల్ సోలుషన్స్ హైదరాబాద్ కంపెనీ వారిచే బుధవారం నాడు ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల బి–టెక్ చివరిసంవత్సరం చదువుచున్న 62 మంది ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. ఎంపిక అయిన వారు చివరి సంవత్సరం వార్షిక పరీక్షలు పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని వీరికి జీతం రూ 3 లక్షల 25 వేల రూపాయలు వుంటుందన్నారు. రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి తప్పకుండ మంచి ఉద్యోగం వస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్లేస్మెంట్ కోరుకునే విద్యార్థుల కోసం కొన్ని చిట్కాలను కూడా పంచుకున్నారు. ఒక మంచి ఉద్యోగం సంపాదించాలంటే కొన్ని విషయాలు తప్పక తెలిసి ఉండాలి. సాఫ్ట్ స్టిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ చాలా ముఖ్యం. కాబట్టి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు తమకు సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే అవసరమని భావించకూడదు. కంపెనీ ఉద్యోగ అవసరాలు, ఉద్యోగ అవకాశాలు గురించి తెలుసుకోవడానికి సీనియర్లతో సన్నిహితంగా ఉండటం ఇంటర్వ్యూలో సక్సెస్ అవ్వడానికి వారి అనుభవాలను తెలుసుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి.విజయకుమార్, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి.వెంకటజవహర్, కళాశాల టాస్క్ఇన్ ఛార్జ్ బత్తిని.సంతోష్ కుమార్, ఫ్యాకల్టీ మెంబర్స్ తోటి విద్యార్థులు ఎంపిక అయిన వారికి అభినందనలు తెలియజేసారు......

# నేను వాడేది ఈ కళ్ళ జోడే..!

## కంటి వెలుగు కళ్ళజోడు విశిష్టతను తెలిపిన వైరా ఎమ్మెల్యే..

**వైరా, మార్చి 15 (మనం న్యూస్) :** నేను వాడేది ఈ కళ్ళజోడే అని.. ఈ జోడు కంటికి ఎంతో రక్షణగా.. కంటి చూపు సుస్పష్టంగా ఉందని..కంటి వెలుగు కళ్ళజోడును చూపిస్తూ వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వ్యాఖ్యానించారు.. వైరాలో ఎనిమిదవ వార్డు లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ చాలాచోట్ల కళ్ళజోళ్ళు కొనుగోలు చేశానని.. ఆ కళ్ళజోళ్ళు నాకు ఏమాత్రం సంతృప్తి ఇవ్వలేదని ఆయన తెలిపారు ...కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా తాను కంటి పరీక్షలు చేయించుకున్న అనంతరం జోడు ధరించానని... గతంలో వాడిన జోళ్ళు కంటే వంద శాతం మిన్నగా ఉందన్నారు.. అప్పుడు తనకు ఒక విషయం అర్థమైందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతోమంది నిష్ణాతులైన కంటి వైద్యుల సలహాలు సూచనలు వారి ప్రతిభతో ఈ కంటి వెలుగు కళ్ళజోడు పురుడు పోసుకుందని ఆయన తెలిపారు ...ఇప్పటికీ ఎప్పటికీ ఈ కళ్ళజోడు నా జేబులోనే ఉంటుందని. ఆయన తెలిపారు..చక్కటి అవకాశం సద్వినియోగం ప్రతి ఒక్కరు చేసుకోవాలని ఆయన సూచించారు..

# ఇల్లందు ఏరియా జెకె 5 ఉపరితల గని ఉద్యోగులను అభినందించిన జిఎం  షాలేం రాజు

**ఇల్లందు మార్చి 15 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి జిఎం బుధవారం ఉత్పత్తి ఉత్పాద  సాధించడానికి సహకరించిన కార్మికులకు అధికారులను అభినందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిఎం షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూజెకెఉపరితలగనిలోనిర్వహించినటువంటి బొగ్గు ఉత్పత్తి) రవాణా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజు 14,146 టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణాచేసినందుకుగాను ఉద్యోగులందరికీ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు శుభాభినందనలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు  కార్మిక సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మొత్తం ఉత్పత్తిలో రిలే–ఎ వారు 5137 టన్నులు, రిలే–బి వారు 4662 టన్నులు, రిలే–సి వారు 4347 టన్నులు బొగ్గును ఉత్పత్తి చేసి రవాణా చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడతారని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పంజాల శ్రీనివాస్, కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం నాయకులు ఎస్. రంగనాథం, జి.సంజీవరావు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

**గ్రంథాలయాన్నిప్రారంభించినజిఎం**

సింగరేణి సేవా సమితి ద్వారా సి.ఈ.ఆర్ క్లబ్ నందు నిర్వహిస్తున్నటువంటి గ్రంథాలయాన్ని జేకే కాలనీలోని బి–7 క్వార్టర్ నందు మార్చి ప్రారంభించుకోవడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.



షాలెం రాజు ముఖ్య అతిథిగా హాజరై ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామజిక సేవా చేయడంలో ముందువరుసలో ఉంటుందని,సి.ఆర్.క్లబ్ నుండి గ్రంథాలయాన్ని జెకె కాలనీకి మార్చడం ద్వారా ఈ చుట్టుపక్కల ఉన్న విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్దంఅయ్యే అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని, ఈ జెకె కాలనీ ఏరియా ఎప్పుడు జనంతో సందడిగా ఉంటుందని, ఈ గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకొని, తమ మేధాశక్తిని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలు ఈ గ్రంథాలయా0లో ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ (పర్సనల్) ఆఫీసర్స్ జి.శ్రీహరి, కే. సాయి స్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్, ఇతర ఉద్యోగులు. విద్యార్థులు పాల్గొన్నారు..

# అదానీ అంశంపై దద్దరిల్లిన పార్లమెంట్

**– బీఆర్ఎస్,విపక్షాల ఆందోళనతో వాయిదాల పర్వం**

**జేపీసీ వేయాల్సిందే : నామ నాగేశ్వరరావు డిమాండ్**





**ఖమ్మం, మార్చి 15 (మనం బ్యూరో) :** మూడో రోజు కూడా అదానీ వ్యవహారంపై పార్లమెంట్ దద్దరిల్లింది. అదానీ వ్యవహారంపై తక్షణమే జేపీసీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు గట్టిగా పట్టుబట్టడంతో పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించాయి. దాంతో లోక్ సభ, రాజ్యసభలో వాయిదాల పర్వం కొనసాగింది. ఈ క్రమంలో తాజాగా 18 ప్రతిపక్ష పార్టీలు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ముట్టడించేందుకు యత్నించాయి. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష నేతలపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా దాడులు చేయిస్తుందని, అదానీ లాంటి వ్యాపార వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ తో సహా 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పాత, కొత్త పార్లమెంట్ మధ్యలోకి వచ్చి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అదానీ వ్యవహారంపై తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసి, నిజాలను నిగ్గు తేల్చాల్సిందేనంటూ పెద్ద పెట్టున నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పార్లమెంట్ నుంచి ఢిల్లీలోని ఈడీ ఆఫీస్కు కాలినడకన బయల్దేరారు. ర్యాలీలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఉదయం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపీలు ఆ తర్వాత పార్లమెంట్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఎంపీలు, వివక్ష నేతల ర్యాలీని దృష్టిలో ఉంచుకుని ఈడీ ఆఫీస్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ర్యాలీకి అనుమతి లేకపోవడంతో వారి ర్యాలీని ఢిల్లీ పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చిన నేతలను విజయ్ చౌక్ లోనే నిలువరించారు. అయితే బారికేడ్ల ఏర్పాటు, భారీ స్థాయిలో బలగాల మోహరింపులతో ప్రతిపక్ష నేతల ర్యాలీని అడ్డుకున్నా తర్వాత లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత ఖర్గే నేతృత్వంలో ఈడీ ఎస్కే మిశ్రాను కలిసి,లేఖను అందజేశారు. అదానీ లాంటి వారిపై వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని, దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని ఈ సందర్భంగా లేఖలో ఈడీని కోరామని నామ చెప్పారు. ఇది ఎంతో పెద్ద కుంభకోణం.. ఆ గ్రూప్ లో ఎల్ఐసి, ఎస్బీఐ,ఇతర బ్యాంకుల పెట్టుబడులు ఉన్నాయని, ప్రభుత్వ ఆస్తుల కొనుగోలుకు ప్రభుత్వం ఒక వ్యక్తికి డబ్బు ఇస్తోంది.. గతంలో కొద్దిపాటి వ్యాపారాలు ఉన్న వ్యక్తి అనూహ్యంగా రూ.13 లక్షల కోట్లకు ఎలా ఎగబాకాడని, ఇది ఎలా సాధ్యం ? ఎవరు డబ్బు ఇస్తున్నారు.. మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధం ఏమిటీ? అని లేఖలో ప్రస్తావించినట్లు నామ తెలిపారు. బీఆర్ఎన్, ప్రతిపక్ష నేతల గళాన్ని కేంద్రం  అణచివేస్తున్నదని నామ ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రం బేషజాలకు పోకుండా తక్షణమే అదానీ అంశంపై జేపీసీని వేసి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని నామ కోరారు. ప్రతిపక్షనేతలపై కావాలని దర్యాప్తు సంస్థల్ని పంపించడం సరికాదని, కేంద్రం తీరు మార్చుకోవాలన్నారు. అదానీ –హిండెన్ బర్గ్  అంశంపై దర్యాప్తు కోసం బీఆర్ఎస్, వివక్ష పార్టీలు పట్టుబడుతున్నా ఎందుకు వెనక్కిపోతున్నారని నామ ప్రశ్నించారు.

**పుట్టిన రోజైనా పార్లమెంట్లోనే నామ :**

బుధవారం పుట్టిన రోజైన ప్పటికీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజల కోసమే పార్లమెంట్లో బంధీ అయ్యారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన అలుపెరగని పోరాటం చేస్తున్నారు. పుట్టిన రోజు వేడులకు దూరంగా ఉండి, పార్లమెంట్ కు హాజరై, ప్రజల కోసం ఉద్యమిస్తుండడం పట్ల సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి. కనీసం కుటుంబానికి కూడా చేరువులో లేకుండా ప్రజలే ముఖ్యమంటూ పార్లమెంట్ కు  హాజరై, అదానీ అంశంపై పార్లమెంట్ సాక్షిగా ఉద్యమిస్తుండడం ప్రశంసలందుకుంటున్నారు. 'నాకు ప్రజలు, దేశం కంటే ఏది ఎక్కువ కాదు.. నన్ను ఎన్నుకున్న ప్రజలకు మేలు చేయడమే తన జీవిత లక్ష్యమని నామ పేర్కొన్నారు.

# వైరా ఎస్బిఐలో సెన్సార్ అలజడి..

**పావుగంట సేపు మోగిన హెచ్చరిక అలారమ్..**





**వైరా మార్చి 15 (మనం న్యూస్):** వైరా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టౌన్ బ్రాంచ్ లో బుధవారం రాత్రి 10 15 నిమిషాల సమయంలో సెన్సార్ అలజడి జరిగింది... ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఆ బ్యాంకు నుండి అలారం హెచ్చరిక చేస్తూ మోగటం అటుగా వెళ్లే ప్రయాణికులతో పాటు సమీపంలో ఉన్న ప్రజలకు కొంత టెన్షన్ వాతావరణాన్ని తెచ్చిపెట్టింది సహజంగా బ్యాంకులో దొంగతనాలు నివారణ కోసం చుట్టుపక్కల ప్రజలను అలర్ట్ చేసేందుకు ఈ సెన్సార్ హెచ్చరిక అలారంను బ్యాంకుల్లో టెక్నికల్ గా ఏర్పాటు చేస్తారు దాదా పావుగంట వరకు ఈ అలారం మోగటంతో సమాచారం తెలుసుకున్న బ్యాంకు అధికారులు సిబ్బంది హుటా హుటిన అక్కడికి చేరుకొని బ్యాంకు తాళాలు తెరిచి పరిస్థితిని సమీక్షించారు చాలాసేపు సెన్సార్ ను చెక్ చేశారు టెక్నికల్ పరిస్థితిని గమనించారు బల్లి వంటి జీవరాసులు తెలుగులాటు వలన కూడా సెన్సార్ మోగుతుందని అంతేకాక టెక్నికల్ సమస్యగా భావించి అక్కడినుంచి వెనుతిరిగారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిరుద్యోగుల జీవితాలతో టిఎస్పిఎస్సి చెలగాటం

**– టిడిపి వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య**



**ఏన్కూరు, మార్చి 15(మనం న్యూస్):** తెలంగాణరాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షల నిర్వహణలో విఫలమైందని తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ నియామక పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి పెరిగిందన్నారు. టీఎస్పీఎస్సి పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంపై తక్షణమే విచారించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పండుగ వాతావరణంలో

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రూరల్ ఎంపీపీ  బెల్లం ఉమా, జెడ్పీటీసీ వై. వరప్రసాద్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, తిరుమ లాయపాలెం మండల అధ్యక్షుడు వీరన్న, కార్పొరేటర్ బుడిగం శ్రీను, నాయకులు పోట్ల శ్రీను, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు రవి, మోరంపూడి ప్రసాద్, వాకదాని కోటేశ్వరరావు, గోడ్డేటి మాధవరావు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యం, ఫీడ్ ద నీడ్ స్వఛంద సంస్థ ఛైర్మన్ గారపాటి అనురాధ, దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు లక్ష్మి, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ నుంచి మేదరమెట్ల స్వరూపారాణి, రాములమ్మ, తదితరులుతో పాటు నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల క్రిష్ణప్రసాద్ పాల్గొన్నారు.

**భారీ ఎత్తున రక్తదాన శిబిరం**

ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా 265 మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి, రక్తదానం చేశారు.

**హెల్మెట్ల పంపిణీ**

నామ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు .గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించిన అనంతరం డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. అలాగే హెల్మెట్లను రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఉచితంగా ద్విచక్ర వాహనదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి...

(మొదటి పేజీ తరువాయి)

అర్హులకు పోడు పట్టాలు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ జడ్పిటిసిలకు ప్రత్యేక గదులు కేటాయించాలని గత సమావేశంలో తీర్మానించిన విధంగా గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు . అనంతరం జడ్పి సిఈఓ విద్యాలత 2023–24 సంవత్సరంపు వార్షిక బడ్జెట్ 60 కోట్ల 30 లక్షల 8 వేల రూపాయలతో సభలో ప్రవేశపెట్టగా, సభ్యులందరూ ఏకగ్రీకంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , జడ్పి సిఈఓ విద్యాలత , వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు , జడ్పిటిసిలు , యంపిపిలు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .